

బిజినేపల్లిలో మొక్కకు నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు



వంగూరులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



మంచాలకట్టలో..

చెట్లుంటేనే మానవ మనుగడ

అచ్చంపేట/వంగూరు/ఉప్పునుంతల: చెట్లుంటేనే మానవ మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట మున్సిపల్ కార్యాలయం, వంగూరు మండలంలోని పోల్కంపల్లి, మండలంలోని కాంసానిపల్లిలో నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 9వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి సోదరులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. కంసానిపల్లిలో మొక్కలు నాటారు. ఆర్డీఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పోరెడ్డి శైలజ, డీఎల్‌పీఓ వెంకటప్రసాద్, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీఓ నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

కల్వకుర్తి టౌన్: పర్యావరణాన్ని కాపాడుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్లు, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రతతో ఆరోగ్యం

నాగర్‌కర్నూల్: పరిసరాలను పరిశుభ్రతతో ఆరోగ్యం ఉంటారని అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. మండలంలోని గుడిపల్లి, నాగర్‌కర్నూల్ పట్టణంతోపాటు, బిజినేపల్లిలో ఆయన హాజరయ్యారు. బిజినపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గగ్గలపల్లిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎంపీడీఓ కోటేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సెక్రెటరీ అశ్విని, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడూరు: పరిసరాల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంపీడీ జ్యోతిపరోసియా అన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం అనీల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, విజయ, సుచిత్ర, శాంతమ్మ, క్షేత్రసహాయకుడు హనుమంతుశర్మ పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు గౌరారం, తాళ్లపల్లి, గౌరెడ్డిపల్లి, రాకొండ అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనంపై అధికారులు ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రాంలాల్, ఎంపీడీఓ కృష్ణయ్యలు గ్రామాలను సందర్శించి పరిశీలించారు. ప్రభావతమ్మ, అరుణ, ఏఎన్ఎంలు రాధిక, శారద, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, లక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని లింగాల, పద్మన్నపల్లి, అంబట్‌పల్లి, అవుసలికుంట, సూరాపూర్ గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ నాగార్జునరెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ ఇమాం అలీ, జీహెచ్ఎం బషీర్ అహ్మద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బల్మూర్: మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పాఠశాలలు, కేజీబీవీ, వసతి గృహాల్లో పరిసరాలతో పాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రాఘవులు,



నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లిలో పాల్గొన్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

హెచ్ఎం నరేందర్, నాయకులు వెంకట్‌రెడ్డి, ఖదీర్, చంద్రమౌళి, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీ వద్ద సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నాగశేషి, పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక బృందాలు తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అమ్రాబాద్ మండల డిప్యూటీ తహసీల్దార్ రవూఫ్ హాజరయ్యారు. అనంతరం ప్రజలలో అవగాహన కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యదర్శి భీముడు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్/తాడూరు: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని డీఆర్‌డీఓ చిన ఓబులేషు పిలుపునిచ్చారు. కల్వకుర్తి మండలం మార్చాల, తూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీ వెంకటరాములు, ఏపీఓ చంద్రసిద్దార్థ, ఏపీఎం శేఖర్, పాఠశాల హెచ్ఎం వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్, రాఘయపల్లి, చౌదర్‌పల్లి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి ఖాజా నిజామ్ అలీ పర్యటించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో వీధులను శుభ్రం చేయించారు. ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ ఆర్. లక్ష్మణ్, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్ఎంలు, టీఏలు ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్, మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రవణ్‌కుమార్ మొక్కలను నాటారు. ఏపీఓ నాగరాజు,ఏపీఎం పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు, కమిషనర్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహిమూదా బేగం, కౌన్సిలర్లు రహీంపాషా, నమూమ్, పిన్నంశెట్టి జ్యోతి పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ప్రత్యేక అధికారి ఇసాక్ హుస్సేన్ పాల్గొన్నారు. అధికారులు, తదితరులు ఉన్నారు.



తెలకపల్లిలో



లింగాలలో



బల్మూర్‌లో



పెద్దకొత్తపల్లిలో ..



మన్ననూరులో..



కల్వకుర్తి మార్చాలలో..



తాడూరులో..

క్లుప్తంగా

చెక్కుల పంపిణీ



వెల్దండ: మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన జక్కుల శ్రీశైలం, బండ్ల శివలకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు అయిన చెక్కులను కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం సోమవారం అందజేశారు. ఒక్కొక్కరికి రూ.27 వేల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాహెబ్, బోజిరెడ్డి, సైదులుగౌడు, ప్రదీప్ ఉన్నారు.

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

పెద్దకొత్తపల్లి: పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని పారాలీగల్ వలంటర్ శ్రీనివాసులు అన్నారు. పెద్దకార్పాములలోని రైతు వేదికలో పారాలీగల్ ఆధ్వర్యంలో సోమవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడితే అధిక దిగుబడులను పొందవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఈఓ జానకిరాం, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కొల్లాపూర్: గిరిజన వెల్ఫేర్ కార్యాలయాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోనే కొనసాగించాలని కోరుతూ నియోజకవర్గానికి చెందిన గిరిజన సంఘం నాయకులు కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం పట్టణానికి వచ్చిన కలెక్టర్‌ను వారు కలిశారు. గిరిజన వెల్ఫేర్ కార్యాలయాన్ని మన్ననూరులో కొనసాగించేందుకు చేపట్టిన చర్యలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హన్మంతునాయక్, గిరిజన నాయకులు గోపినాయక్, గోవిందునాయక్, సిద్దునాయక్, బాలునాయక్ తదితరులున్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ నర్సింహారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ కోటేశ్వర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు హాజరయ్యారు. పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థిని ఎంపిక

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ జిలా కేంద్రంలోని స్థానిక సీఎస్ఆర్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని జి.తేజస్విని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినిని ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల ఫౌండర్ భాస్కర్ రావు చంద్రకళ, పాఠశాల యాజమాన్యం ఫసీయొద్దీన్, వెంకటేశ్వరరావు, పీఈటీలు నరేష్, గోపీనాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం కోర్స్ డైరెక్టర్ బషీర్ అహ్మద్ అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. లింగాల, బల్మూర్, ఉప్పునుంతల మండలాలకు చెందిన తెలుగు బోధకులు హాజరయ్యారు. రిసోర్సుపర్సన్లు బి. సుందరయ్య, ఎం.రమేష్ తెలుగు బోధనలో అవలంభించాల్సిన మెళుకువల గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం తెలుగు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన వివిధ పాఠశాలలకు చెందిన తెలుగు పండిత్‌లను, పదోన్నతిపై జీహెచ్ఎంగా వచ్చిన బషీర్ అహ్మద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త కార్యదర్శుల నియామకం

లింగాల: మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు కొత్త పంచాయతీ కార్యదర్శుల నియామకం అయినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు సోమవారం తెలిపారు. లింగాల మేజర్ పంచాయతీ కార్యదర్శిగా వీరస్వామి, లలిత(సూరాపూర్), వంశీ(అంబట్‌పల్లి), రాజేష్‌రెడ్డి(కోమటికుంట), కె. బాలస్వామి ఇన్‌చార్జ్(దారారం), నర్సింహా ఇన్‌చార్జ్(రాయవరం)కు కేటాయించినట్లు పేర్కొన్నారు.

అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు

నాగర్‌కర్నూల్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్(బెస్ట్ స్కీం)లో జరిగిన అక్రమాలపై సోమవారం ప్రజావాణిలో సామాజిక కార్యకర్త వి.రాజశేఖర్ శర్మ ఫిర్యాదు చేశారు. కొంతమంది అనర్హులు బెస్ట్ స్కీం ద్వారా రూ.లక్షల రుణాలు తీసుకొని వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వాన్ని మోసం చేశారని వివరించారు. నిధులు అక్రమంగా స్వాహా చేసిన వారిపై విచారణ నిర్వహించి చట్టప్రకారంగా చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజారవాణా సేవలు విస్తరించాలని వినతి

మన్ననూర్: శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం దర్శించుకుని తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా మన్ననూర్‌లోని మృగవాణి రెస్టారెంట్ ప్రాంగణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. మద్దిమడుగు మాచర్ల గ్రామాల మధ్య కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. అచ్చంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న రాగం తిరుపతయ్యను డిపో స్పేర్‌లో ఉంచారని, విధులు నిర్వహించుకునే విధంగా సహకరించాలని కోరారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన అమ్రాబాద్ మండలంలో బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ వైస్‌ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, రహీం, సీనియర్ నాయకులు జాకీర్, జనార్దన్, వెంకటయ్య, రవి, వెంకటేశ్, దేవేందర్, అంజి, లక్ష్మణ్, రంజిత్ ఉన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కాంగ్రెస్ నాయకులు

గ్యారంటీ హామీల అమలులో ప్రభుత్వం విఫలం



వెల్దండ: ఆరు గ్యారంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో పథకాలను పూర్తి చేస్తామన్నా ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి 8 నెలల గడిచిన పథకాలను అమలు కావడం లేదని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతు భరోసా పథకం పూర్తిగా విస్మరించారన్నారు. విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, అశోక్, శ్రీను, బాల్ లక్ష్మయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



చారకొండ: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కేసీ ప్రమీల అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మండలంలోని తుర్కలపల్లి రైతులకు సంబంధిత పొలం 359 సర్వే నంబర్‌లో 12 గుంటల భూమి ఇతరులకు ఆన్‌లైన్‌లో నమోదుపై ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లిలో ఇటీవల కాంగ్రెస్ నాయకులు దొబ్బల చెన్నయ్య మృతి చెందాడు. సోమవారం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, నాయకులు జగన్, రాములు యాదవ్, చందునాయక్, అజీమ్, రవికిరణ్‌రెడ్డి, అరీఫ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

యువతి అదృశ్యం: కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని దాసర్లపల్లికి చెందిన యువతి అదృశ్యమైన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ లెనిన్ వివరాల ప్రకారం ఎప్పటిలాగా కుటుంబసభ్యులతో కలిసి యువతి నిద్రించింది. ఉదయం లేచి చూడగా కన్పించలేదని దీంతో యువతి తల్లి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గ్రామానికి చెందిన ఖాదర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొన్నది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తిరూరల్: దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన షాద్‌నగర్ డిటెక్టివ్ ఎస్ఐ రాంరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐతో పాటు 5 మంది కానిస్టేబుల్‌లను ఉద్యోగాల నుంచి తొలగించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జగన్, కుర్మయ్య, మాధవులు, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: వెల్దండ మండలానికి చెందిన ఓ దళిత మహిళ సునీతను దొంగతనం నెపంతో పోలీసులు స్టేషన్‌కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం చట్ట విరుద్ధమని కేవీకే జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. మహిళ కుమారుడు మైనర్ బాలుడిని కూడా తీవ్రంగా కొట్టడం అమానుష చర్య అన్నారు. ఇందుకు బాధ్యులైన షాద్‌నగర్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బక్క రామకృష్ణ, రాములు, చంద్రయ్య, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వయనాడ్ వరద బాధితులను ఆదుకుందాం

నాగర్‌కర్నూల్‌రూరల్: కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సానికి కొండ చరియలు విరిగి పడి ఎంతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అశోక్, సత్యనారాయణ, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

బల్మూర్: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో వయనాడ్‌లో సర్వ కోల్పోయిన వరద బాధితులకు సాయం అందించేందుకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు లాల్‌మహ్మద్, ఆంజనేయులు, బారిమామ్, మధు, మాసయ్య పాల్గొన్నారు

తెలకపల్లి: మండల కేంద్రంలోని కిరాణ, వ్యాపార దుకాణాల వద్ద సీపీఎం బృందం విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలను కేరళ వయనాడ్ ప్రజలకు అందజేయనున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, రామకృష్ణ, కాశన్న, అమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే

కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన రైతు కుమ్మరి చంద్రయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్‌గాంధీ జిల్లెల్ల గ్రామంలో పర్యటించారు. మృతుడి భార్య తిరుపతమ్మ, ఆమె కుమారుడు నితిన్‌లను పరామర్శించారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని మృతుడి కుమారుడికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సొంత డబ్బులు రూ.3.50 లక్షలతో ఆటోను కొనుగోలు చేసి క్యాంపు కార్యాలయం ఆవరణలో నితిన్‌కు అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాములు, ఆనంద్ కుమార్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నితిన్‌కు ఆటో అందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గణిత ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సోమవారం నిర్వహించిన గణిత ఉపాధ్యాయుల సమావేశంలో ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. గెజిటెడ్ ఉపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన గణిత ఉపాధ్యాయులు హనుమంత్‌రెడ్డి, గజేంద్ర శ్రీనివాస్, లక్ష్మారావు, బషీర్ అహ్మద్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇటీవల బదిలీలో మండలానికి వచ్చిన గణిత ఉపాధ్యాయులను స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రవిశేఖర్ తెలంగాణ గణిత ఉపాధ్యాయుల ఫోరం ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీధర్‌రావు, పరమేశ్వర్ ప్రసాద్, తాహెర్ పాషా, శంకరయ్య పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వను పరిశీలించిన అధికారులు

చారకొండ: మండలంలోని జూపల్లి శివారులో కేఎల్ఐ డీ 82లో భాగంగా కాల్వ నంబర్ 16 నిర్మాణ పనులు చేపట్టి సాగునీరు అందించేవిధంగా కృషి చేయాలని నాగర్‌కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, గ్రామస్తులు రంగినేని వెంకటేశ్వర్ రావు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులకు సమస్యను వివరించగా ఈ మేరకు కేఎల్ఐ డీఈ సాంబయ్య, ఏఈ శ్రీకాంత్ సంబంధిత అధికారులు జూపల్లిలో పర్యటించారు. కాల్వ నిర్మాణ పనులపై ఆరా తీశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సైదులు, వెంకటయ్య గౌడ్, అలీ, నూకం శ్రీను ఉన్నారు.



కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

ఎస్ఐకి సన్మానం

మన్ననూర్: అమ్రాబాద్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌ను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి మల్లేష్, నిరంజన్ తదితరులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కులవివక్షను రూపుమాపుదాం



నాగర్‌కర్నూల్‌రూరల్: కుల వివక్ష రూపుమాపుదామని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పల్లె నిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ గ్రామంలో డీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేసి మాట్లాడారు. అంటరానితనం, కులవివక్షత, దళితులపై హత్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నేటికి దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కులవివక్షత నిర్మూలనకు చర్యలు చేపట్టాలని, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కాకునూరి కురుమూర్తి, కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఉస్సేన్, బాలు, సహాయ కార్యదర్శులు కాకునూరి రాజు, బాలమశమ్మ, దుడుమయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



తెలకపల్లి: మండలంలోని గౌరారంలో సోమవారం రాత్రి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం మొదటి ఆదివారం కోట మైసమ్మకు పూజలు చేసి సోమవారం బోనాలు పండుగను నిర్వహించడం ఆనవాయితీ. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టి పడేలా బోనాలను అలంకరించుకుని డప్పు, చప్పుళ్లతో ఆలయానికి చేరుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామచివరలో ఉన్న పోచమ్మ దేవాలయాన్ని అలంకరించారు. భక్తులు తరలివచ్చి బోనాల ఉత్సవాలను తిలకిస్తారు.

కస్తూర్బా, గురుకుల పాఠశాలల తనిఖీ



కోడేరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రవణ్‌కుమార్, ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.